# వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం



సంకలనం
డా॥ రేమెళ్ళ అవధానులు
శ్రీ వేద భారతి

# వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | వేదాలు - పారిభాషిక పదాలు | 1 |
| 2. | వేదాలు - మన అవసరాలు | 4 |
| 3. | వేదాలు - ఉదాత్త భావనలు | 7 |
| 4. | ఋషులు, గురువులు | 9 |
| 5. | సనాతన ధర్మం | 12 |
| 6. | ప్రస్థానత్రయం, ఉపనిషత్తులు | 16 |
| 7. | వేదాల ఆవిర్భావము, వేదశబ్దం నిర్వచనాలు | 19 |
| 8. | వేదశాఖలు | 26 |
| 9. | వేదాలు - నిర్మాణ భాగాలు | 32 |
| 10. | వేదాల వివరాలు - సంక్షిప్తంగా | 36 |
| 11. | శాస్త్రాల వివరాలు సంక్షిప్తంగా | 40 |
| 12. | విద్యలు - వివరాలు | 45 |
| 13. | వేదశాస్త్రాలు - ఆధునిక విజ్ఞానం | 49 |
| 14. | స్వరాలు - పాఠాలు | 52 |
| 15. | వేదాలు - విదేశీయులు | 53 |
| 16. | అధ్యయనం - పరిశోధన - ఆవశ్యకత | 56 |


.... ii

17. వేద పరిరక్షణ – మన కర్తవ్యం 60

**మొదటి భాగం:** వేద వాఙ్మయము 61

**రెండవ భాగం:** వేద విద్యకు ప్రమాదాలు 64

**మూడవ భాగం:** పరిష్కార మార్గాలు, చేస్తున్న ప్రయత్నాలు 66
(తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన అనేక పథకాలు,
శ్రీ వేదభారతి కంప్యూటర్ ప్రయత్నాలు,
మిగతా సంస్థల ప్రయత్నాలు)

**అభ్యర్థన** 71

# వేదపరిభాష, వేదశాఖా పరిజ్ఞానం

## పరిచయం

దేశంలో అనేక ధార్మిక సంస్థలు, విద్యాలయాలు, ఆశ్రమాలు, గురుకులాలు, మఠాలు, మందిరాలు, ఇంకా ఎన్నో సంస్థలు, ఎందరో వదాన్యులు, మహానుభావులు, వేద విద్యను పరిరక్షించుకోవాలని, వేద విజ్ఞానాన్ని పరిశోధించి ప్రచారం చెయ్యాలని నిరంతరం కృషి చేస్తున్నారు. దానికి సంబంధించిన వసతులను, వనరులను, వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు, వృద్ధి చేస్తున్నారు కూడా. గురువుల కటాక్షంతో విద్యార్థులు తయారవుతున్నారు. తిరిగి వేద విద్య దేశంలోని కొన్ని ప్రాంతాల్లోనైనా నిలబడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఇది నిస్సంశయంగా అభినందనీయమే ! ఆ కృషిలో పాల్గొంటున్న అందరికీ అభివందనములు, ధన్యవాదాలూ !!

## ప్రస్తుత పరిస్థితి :

అయితే, నేటి తరానికి చెందిన విద్యార్థులకు, యువతకు పాఠశాలల్లో గాని, చుట్టూ ఉన్న సమాజంలో గాని, వేదాల గురించి, శాస్త్రాల గురించి తెలుసుకునే అవకాశాలు కనిపించడం లేదు. అంతేకాదు. చాలా మంది వేద విద్యార్థులు కూడ తాము అధ్యయనం చేసిన వేదశాఖలకు సంబంధించిన పఠన పాఠనాదులకు మాత్రమే పరిమితమవుతున్నారు. వేదాలకు చెందిన పారిభాషిక పదాలపైన, మౌలికమైన అంశాలపైన అవగాహన ఇంకా పెంచుకోవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తోంది.

**కనీస పరిజ్ఞానం – ఆవశ్యకత :**

వేద శాఖల గురించి కనీసపరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. ఈ సూచన విద్యార్థులకే కాదు, చాలామంది పెద్దవారికి కూడా వర్తిస్తుంది. వేదాలకు సంబంధించి స్థూలంగానైనా సమగ్రమైన అవగాహన ఉన్నప్పుడే, సర్వాంగీణమైన అభివృద్ధిని సాధించడం సాధ్యం అవుతుంది. ఉదాహరణకు, వేదం అనే పదానికి ఎన్ని పర్యాయపదాలు ఉన్నాయో, ఎంత లోతైన అర్థాలు ఉన్నాయో తెలిస్తే చాలా ఆనందం కలుగుతుంది.

**పారిభాషిక పదాలు – వాటి అర్థాలు :**

ఈ పరిస్థితులలో, మన వేదశాస్త్రాలకు చెందిన పారిభాషిక పదాలను, వాటి అర్థాలను, ఆధునిక విద్యార్థులకు, యువతకు, సంక్షిప్తంగానైనా అందిద్దామనే ఉద్దేశ్యంతో ఈ చిన్ని పుస్తకాన్ని సంకలనం చేయడం జరిగింది. దానికొరకు మనం నిత్యం వ్యవహరించే అతి ప్రధానమైన వేదాల పారిభాషిక పదాలను సేకరించి, వాటి అర్థాలను ప్రశ్న–సమాధాన రూపంలో పొందుపరచడం జరిగింది.

**వేదశాఖలు – వాటి పరిస్థితి :**

వీటితో బాటు, మన వేదవిజ్ఞానం ఎన్ని శాఖలుగా, ఎంత విస్తారంగా వ్యాపించిందో, ఎటువంటి ఉపద్రవాలను ఎదుర్కొందో, ఇప్పుడు ఏ స్థితిలో ఉందో కూడా సంక్షిప్తంగా అందించడం జరిగింది.

**వేద పరిరక్షణ – మన కర్తవ్యం :**

ఈ సందర్భంగా, తిరుమల తిరుపతి దేవస్థానములు వేదసంరక్షణ కొరకు చేపట్టిన అనేక పథకాలను, శ్రీవేదభారతి తీసుకొన్న "కంప్యూటరు ద్వారా వేద పరిరక్షణ" కార్యక్రమాన్ని, దేశంలో అతి ప్రముఖమైన

కొన్ని సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడ వేదాభిమానుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రస్తుత ఆధునిక సాంకేతిక విప్లవం నడుస్తున్న రోజుల్లో దానిని వినియోగించుకుంటూ వేదశబ్దాన్ని, వేదవిజ్ఞానాన్ని ఏ విధంగా పరిరక్షించుకోవచ్చో కూడా సూచించడం జరిగింది. ఉత్సాహపూరితమైన ఈ విషయాలను తెలుసుకోవడం ద్వారా కొందరు యువకులైనా వేద శాస్త్ర విషయాల వైపుకు ఆకర్షితులవుతారని విశ్వసిస్తున్నాము.

ఈ పుస్తకంలో కొన్ని అంశాలనే స్పృశించడం జరిగింది. ఇందులో ఇచ్చిన నిర్వచనాలను, అర్థాలను ఇంతకంటె మెరుగ్గా చెప్పడం సాధ్యమవుతుందని కూడా భావిస్తున్నాము. ఇందులో రాగల్గిన అనేక క్రొత్త అంశాలను, మెరుగైన నిర్వచనాలను వేదాభిమానులు అందజేస్తారని, ఆశిస్తున్నాము.

“మహామహెూపాధ్యాయ”, ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు గారు ఈ పుస్తకాన్ని పరిశీలించి అభినందించారు.

సద్గురు శ్రీ కందుకూరి శివానంద మూర్తి గారు వారి ఆమోదాన్ని అనుగ్రహించారు.

వేదమాత అనుగ్రహాన్ని పొందటానికి చేసిన ఈ చిన్న ప్రయత్నాన్ని అందరూ సహృదయంతో ఆదరిస్తారని కూడా ఆశిస్తూ.....

**డా॥ రేమెళ్ళ అవధానులు**